RNI NO.TELTEL/2023/90455

మన ప్రజాప్రతినిధి దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 2 సంచిక : 174 శనివారం ఏప్రిల్ 19 2025, పేజీలు - 4 వెల : 2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

# కన్నుల పండుగగా వెంకన్న స్వర్ణోత్సవం

-వెంకటేశ్వర దేవాలయ స్వర్ణోత్సవ బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించాలి..

-ఆలయ దాతలను భాగస్వామ్యం చేయాలి..

-నా వంతు గా లక్షా నూట పదహార్లు విరాళంగా ఇస్తున్న..

-సిద్దిపేట వెంకటేశ్వర స్వామి దేవాలయ స్వర్ణోత్సవ బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పై సమీక్ష నిర్వహించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



మనప్రజాప్రతినిధి//సిద్దిపేట జిల్లా:సిద్దిపేట పట్టణం లోని సుప్రసిద్ధ క్షేత్రం మోహినిపుర శ్రీ వెంకటేశ్వర దేవస్థానం లో వచ్చే నెల పంతొమ్మిది తేదీ నుండి ప్రారంభం అయ్యే యాభై వ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా సిద్దిపేట క్యాంప్ కార్యాలయం లో హరీష్ రావు స్వర్ణోత్సవాల ఏర్పాట్ల పై ఆలయ నిర్వాహకులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిన్న జీయర్ స్వామి వారు వస్తున్నట్లు... అదిశగా అన్ని ఏర్పాట్లు చేయాలనీ సూచించారు. ఐదు రోజుల పాటు జరిగే బ్రహ్మోత్సవాలకు నిర్వహించే అన్నదాన కార్యక్రమం కు దాతలను భాగస్వామ్యం చేయాలన్నారు. స్వర్ణోత్సవ బ్రహ్మోత్సవాల ఘనంగా వేడుకగా నిర్వహించాలని నా వంతు గా లక్ష రూపాయలు ప్రకటించానన్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ నిర్వహకులకు లక్షా నూట పదహార్లు అందజేశారు. ఉత్సవాలకు అందరిని భాగస్వామ్యం చేయాలని, కమిటీ లు ఏర్పాటు చేసుకొని సమన్వయం తో ముందుకు పోవాలని ఉత్సవాల అంగరంగ వైభవంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, చిన్నా ఆలయ ప్రతినిధులు తదితరులు ఉన్నారు.



# విశ్వవ్యాప్తంగా అమర్నాథ్ సేవలు



-విశ్వవ్యాప్తంగా అమర్నాథ్ అన్నదాన సేవా సమితి సేవలు

-అమర్నాథ్ అన్నదాన సేవా సమితి నూతన కార్యవర్గం ఏర్పాటు

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావుని కలిసిన నూతన కార్యవర్గం

మనప్రజాప్రతినిధి//సిద్దిపేట జిల్లా:అమర్నాథ్ అన్నదాన సేవా సమితి సేవలు విశ్వవ్యాప్తం అవుతున్నాయి అని అందులో నేను సభ్యుడిగా ఉండటం నా అదృష్టం అని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. అమర్నాథ్ అన్నదాన సేవాసమితి నూతన కార్యవర్గం ఏర్పాటులో భాగంగా నూతన కార్యవర్గం మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ సమితి ద్వారా అమర్నాథ్ యాత్రికులకు చేసే సేవలు వెల కట్టలేనివని, మంచుకొండల్లో మన తెలుగువారి బోజనము స్వీకరించడం అమృతం వంటిదని, దీని వల్ల సిద్దిపేట పట్టణానికి ఎంతో పేరు సమకూరిందని, ఇందులో ఉన్న సభ్యుల కృషి మరువలేనిదన్నారు. గతములో చేసిన సేవలకు తమ వంతు సహాయం ఎలాగైతే చేశానో అదే విధముగా ఎల్లప్పుడూ సమితి ద్వారా నిర్వహించే సేవలకు వెన్నంటే ఉండి సమితి అభివృద్ధికి కృషి చేస్తామని తెలియజేసి, నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు. నూతన అధ్యక్షులు కాచం కాశినాథ్ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని నాకు నా తోటి మిత్రులకు అవకాశం కల్పించిన సమితి గౌరవ సర్వ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేసి, సర్వ సభ్యుల సూచనలతో సమితి అభివృద్ధికి పాటుపడుతామని, అమర్నాథ్ అన్నదాన సేవా సమితి సేవలను విస్తృతపరిచే దిశగా అడుగులు వేస్తామని, త్వరలోనే మిగతా కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకొని ఈ సంవత్సరం అమర్నాథ్ యాత్రికులకు అన్నప్రసాద వితరణకు ఏర్పాట్లు సిద్ధం చేసుకుంటామని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమములో సమితి వ్యవస్థాపక గౌరవ సభ్యులు, సభ్యులు చీకోటి మధుసూదన్, మాజీ మున్సిపల్ చైర్మెన్ కడవేర్గు రాజనర్సు, కోశాధికారి గోపిశెట్టి శరభయ్య, పీ ఆర్ ఓ డా. మాంకాల నవీన్ కుమార్, గౌరవ సభ్యులు అయిత రత్నాకర్, గుబ్బా లింగమూర్తి, గంప శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు మచ్చ వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సరదా ఈత విషాదంగా మారకూడదు

-నీటి లోతు తెలియకుండా ఈత గురించి అందులోకి దూకి విలువైన ప్రాణాలు పోగొట్టుకోవద్దు

-తల్లిదండ్రులు వెంబడి ఉండి పిల్లలకు ఈత నేర్పించాలి

-తల్లిదండ్రులు తమ పిల్లలను ఒంటరిగా చెరువులు, కాలువలు, కుంటల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

-పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్



మప్రజాప్రతినిధి//సిద్దిపేటజిల్లా: వేసవికాలంలో పాఠశాలలు, కళాశాలలకు సెలవులు రావడంతో ఎంతో మంది పిల్లలు యువకులు ఎండ వేడి నుంచి సేద తీరటానికి, ఈత నేర్చుకోవడానికి చెరువులు, కాలువల వద్దకు ఈతకు వెళ్లే అవకాశం ఉన్నందున ఈ క్రమంలో ప్రమాదాలు జరిగి నీటిలో మునిగి ప్రాణ నష్టం జరుగుతుండటం వలన అందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని..ఈత అనేది సరదా అని, అది విషాదంగా మారకూడదని పోలీస్ కమిషనర్ అనురాధ కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈత రానివారు బావులు, చెరువుల వద్దకు ఒంటరిగా వెళ్లకూడదని ఈత ను నేర్చుకునే వారు వారి తల్లిదండ్రుల సమక్షంలో నేర్చుకోవాలని సూచించారు. ముఖ్యముగా తల్లిదండ్రులు తమ పిల్లలను చెరువుల వద్దకు కాలువల వద్దకు కుంటలు వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని.. ముఖ్యంగా పిల్లలపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించి వారిని ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు.

# బెట్టింగ్ జోలికి వెళ్ళవద్దు...

-బెట్టింగ్ జోలికి వెళ్ళవద్దు... బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు..

-వీక్లీ పరేడ్ వల్ల సిబ్బందికి ఫిజికల్ ఫిట్నెస్

-గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలి

-ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్



మనప్రజాప్రతినిధి//సిద్దిపేట జిల్లా:ఆన్లైన్ గేమ్స్, బెట్టింగ్ జోలికి వెళ్లి యువత బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని ఏఆర్ అడిషనల్ డీసీపీ చంద్ర బోస్ కోరారు. జిల్లా కేంద్రంలోని పెద్ద కోడూర్ గ్రామ శివారులో ఉన్న సిఏఆర్ హెడ్ క్వార్టర్ లో జిల్లాలోని సివిల్, ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్, సిబ్బందికి పోలీస్ కమిషనర్ అనురాధ ఆదేశానుసారం ఏ ఆర్ అడిషనల్ డీసీపీ చంద్రబోస్ వీక్లీ పరేడ్ నిర్వహించడం జరిగింది. సిబ్బంది ప్రదర్శించిన ఆర్మ్స్ డ్రిల్, స్క్వాడ్ డ్రిల్ ప్రదర్శనని పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఆర్ అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ వీక్లీ పరేడ్ వల్ల సిబ్బందికి, ఫిజికల్ ఫిట్నెస్ తో పాటు, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి బాగా ఉపయోగపడుతుందని, సమయం దొరికినప్పుడు సిబ్బంది అధికారులు వ్యాయామం చేయడం అనేది చాలా ముఖ్యం అని, మంచి శక్తి సామర్థ్యాలతో ఎలాంటి అనారోగ్యానికి గురికాకుండా విదులు నిర్వహించడానికి మంచి అవకాశం ఉంటుందని ,ఫిట్నెస్ ను అనునిత్యం కాపాడుకోవాలన్నారు. పోలీసులు మంచి జీవన విధానాన్ని అవలంబించాలన్నారు. క్రమశిక్షణతో డ్యూటీలను నిర్వర్తించాలని జిల్లాకు, తెలంగాణ పోలిస్ శాఖకి మంచిపేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏసీపీ మధు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కార్తిక్, పూర్ణ చందర్, ధరణి కుమార్, రాజేష్, విష్ణుప్రసాద్, కార్తీక్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎస్ఐలు ఆర్ఎస్ఐలు పోలీస్ సిబ్బంది ఏఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

